# నగలు-వగలు

మధ్యాహ్నం పన్నెండు గంటలైంది.

ఎండలో మలమలమాడి, అడుగున కాళ్లు అంటుకుపోతూ, గుమ్మం మెట్లెక్కి చూసే సరికి, ఇల్లంతా నకనకలాడుతూ వుంది. బారలా తెరచుకొని, తలుపు రెక్కలు వచ్చి పోయేవాళ్లని, ఆహ్వానిస్తూ ఎదురు చూస్తున్నట్టున్నయ్... శేఖరరావు కోసం....

ఓ మూల చెరగు పరుచుకొని, దంటి దాన్ని పక్కనే వేసుకుని ఆవిడగారు హాగన్నగా పడుకొని వుంది.

కాళ్లకి చెప్పులూ, తలమీద గొడుగూ లేక ఎండ మాంచి తీక్షణంగా వుందేమో, ముఖం నిండా చెమటలు ప్రవహించుకు పోతున్నయి.

ప్రతీది అశ్రద్ధ తనకి! అమాత్రం గొడుగూ చెప్పులూ కొనుక్కోలేదూ? కొన్నా, ఉన్నా నాలుగురోజుల భాగోతమే! గొడుగే హోటలరుగుమీదనో మర్చిపోయొచ్చేస్తాడు. కారో చెప్పులు, ఏ గుడిముందరో, పక్కలో మనుషులో ఎత్తుకుపోతారు.

'ఇంతే! ఈ అడాళు!...ఇంట్లోకి అఖరికి ఏ దొంగాడు దూరినా యింతే...ఇల్లంతా దోచుకుపోతున్నా అరమూత నిద్దర!'

శేఖరరావుకి కడుపులో అకలి దహించుకపోతోంది. విసురుగా అటూ ఇటూ నడిచి ఆవిడగారి చిటికెన వేలు కసిక్కున తొక్కాడు.

'ఎవరూ...?' అని త్రుళ్లిపడి లేచింది కాంత.

కళ్ళు నలుముకొంటూ, 'అప్పుడేపన్నెండయ్యిందండీ! ఎంతలో ఎంతనిద్ర పట్టేసిందో!...తలుపు బారలా తీసుకునిమరీని..' అంటూ ఆవులిస్తూ విసుక్కుంటూ లేచింది.

శేఖరరావు కాళ్లూ చేతులూ కడుక్కుని వచ్చాడు. కాంత నిద్రమొహంతో తూలుతు వుంది. పీటా కంచం పెట్టి అన్నం వడ్డించింది.

'విన్నారా?......మా చెల్లి అత్తగారు దానికి, నెకేసు, మిరియం గాజాలూ, తలకి నెమలిపింఛం రాగిడీ, ఒక ఏమిటికి...పెట్టి పుట్టి ఆ యింట్లో పడింది...బంగారంతో తులతూగి పోతోంది! నేనూ ఉన్నాను— తుమ్మచెక్కలా...ఆడదయి పుట్టాక బంగారం మొయ్యడానికొక్కకపోతే, ఏమిటండి సార్థకం!' అని అడిగింది.

శేఖరరావు కాంత ముఖంలోకి చూసి, కాంత వయస్సూ, ఆమాటల వడ్డీ లెక్కలా వేసి చూశాడు. కాపురానికొచ్చి, ముచ్చటగా మూడేళ్ళు...ఏడాది చంటిపాప...దీనితో, లెక్కకుమిక్కిలి అనుభవం గడించుకున్నట్టు పెద్దరికం మాటలు విని నవ్వుకొన్నాడు.

'నా అవస్థ చూసి, నవ్వుతారు. నవ్వరేం? నగా? నట్రా? ఎంతకాలం బతికినా ఇంతేగా? మీకిచ్చి పెండ్లిచేసింది తమాషా కనుకొన్నారా? బొతెడంత కట్నం పోసి...' అంటూ ఆగింది.

**రమణశ్రీ**

'ఆఁ' అని తలెత్తిచూశాడు. పౌరుషాన్ని అపూతపరిచే స్త్రీ స్వార్థపరత్వాన్ని దప్పున గుర్తించాడు. ఇంతకీ, తనకి పెళ్ళయిన తర్వాతనించీ, ఏమాత్రం నగలపట్ల శ్రద్ధ వహించలేదనేగా? తాపత్రయం! దాని కోసం ఎన్ని మాటలు హృదయంలోంచి ఏరడానికైనా సిద్ధపడుతోంది.

'తర్వాత?'

'పెళ్లి చేసి, మీకు కట్టబెట్టేంది సుఖపడానికా కాదూ? నగయూ, నాణ్యాలతోనే ఆడదానిబతుకు! మీ ఐశ్వర్యం పైకి కనిపించాలంటే, అదేకిటుకు!... పదిమంది నోళ్లలో నలిగి నానాలంటే, అదేనండి రహస్యం!'

శేఖరరావుకి మాటలేం తలకెక్కడంలేదు. తీరికలేని చిట్‌ఫండ్ కంపెనీపని. ఎంతసేపూ వసూళ్లు, చేబదుళ్ళతో ఏజంట్లతో ఒక క్షణం తోడాగా ఊపిరి పీల్చడానికి తీరి లేదు. చిన్న బాంకింగ్ వ్యవహారంలా సాగుతోంది. నాటికి ఇరవై రూపాయలు మిగిలే కమీషనులు గుణించుకొంటూ ఎంతసేపూ గడించుకొంటూ ఉండటంతప్ప ఆడవాళ్ల అచ్చటా ముచ్చటా తీర్చే ధోరణిలో లేడు.

'కొత్తగా కంపెనీ పెట్టాము! అది కాస్త అభివృద్ధి కానీ, చేయిద్దాం!' అని దాటుకుంటూ వస్తున్నాడింతకాలం. ఇక చెల్లెలుగారు చేయించుకోగానే, అది పంతానికి వచ్చి, గుమ్మడి కాయలా గుండెల మీద పడేలావుంది.

'ఈ బంగారం ధర తగ్గనీ... చేయించుకోవచ్చు.' అన్నాడు ప్రస్తుతానికి వదిలించుకొనే ధోరణిలో.

పాపం! కాంత కోర్కె తీర్చలేక పోతున్నానే, అనే కించ కొంచెం కొంచెం రగుల్తూనే వుంది.

'బాగా సెవుంది! సముద్రస్నానానికి,



"ఆ మోసేగాడిదవచ్చి మోసేగాడిదలన్నిటినీ చెడగొడుతోంది..."

# నగలు - వగలు

కేరటాలు అగనీయ్, స్నానంచేద్దాం... అన్నట్టుంది. ఎప్పటికప్పుడు వాయిదా వేసు కుంటూ వచ్చారు. పెళ్ళి తతంగం పూర్తయిన దగ్గర్నుంచి, ఆశలు పెడుతూనే, వచ్చారు. మీ ఆలోచన ఓ పట్టాన తెమిలేనా? ఎన్నా ళ్ళాలోచిస్తారో కానివ్వండి!'

కాంతమాటలు వినికూడా లెక్క చెయ్య కుండా గుమ్మం దాటిపొయ్యాడు చేతులు కడుక్కొని...

'ఎవరికీ పట్టని సంసారం... ఎందుకొ చ్చిన బతుకు?' అనుకొంది. యేళ్ళుగా పెరిగిన మేఘాలు కళ్ళలో కరగడం మొదలు పెట్టాయి. ఎలాగేనా, తన కోర్కె సాధిం చుకుతీరాలి! వీళ్ళు మనుషులైనా మానులైనా చిగురింపచెయ్యాలి!

'ఇంకా ఏమో చేయించి, ఒరగబెడతా రని, ఆశ...' అని మనస్సు ఊరడిస్తోంది. ఆశ వహించడం మానవలక్షణం. ఆ ఆశ వుండబట్టే, ఇన్ని దుఃఖాలూ, విషాదాలు గొంతులో అడ్డుపెట్టుకొని, సంసారం చేస్తోంది.

చంటిది నిద్రనించి ఉలిక్కిపడి లేచింది. లేస్తూనే, ఏడుపు సాగించింది. రెండేళ్ళు వచ్చినందుకు ఇంత అన్నం తినాల్సింది పోయి, గోరుక్కొరిచేస్తోంది 'పాలు, పాల'ని—

ఈ వయస్సులో, ఇంత లేతవయస్సులో చిలకా గోరింకల్లా కేరుతూ ప్రేలుతూ ఉండవలసిన తను—సంసారం బాదర బందీలో సతమతమైపోతోంది. దీనికి, వీనుకి ధగధగ మెరిసే నగలే!

అత్తగారు అవతలవీధినించి, ఏవో వార్తలు మోసుకొచ్చేవుంటుంది. రోజూ తమ ఇల్లో చర్చావేదిక! ఇరుగు పొరుగులు తేల్చుకోలేని నివేదికలూ, సమస్యలూ అన్నీ క్షణాలమీద అత్తగారు తప్పొప్పుల పట్టిక తయారుచేసి ఆనందిం చడం...

'అవ్వాయీ ఫోంచేసి, జబ్బిపోయా రేమిటి కాంతం!' అని కూలబడి, 'వాడి ప్రజానికెక్కణ్ణుంచొచ్చి పడిందోగాని, ఆ కంపెనీ, ఒకో అప్పుడు రాత్రి పది వద కొండు...కూడా బనోతుంది. ఓ పట్టాన జీవుడు తెరిపిన పడితేనేగాని, మనిషి కాడు.'—అని ఉస్సురుమంది గోవిందమ్మ ఎండవేడికి చిడిముడి పడుతూ.

'అత్తయ్యా! మా చెల్లెలి అత్తవారు ఎన్నిరకాలు చేయించారో విన్నారా! సత్యనారాయణమూర్తి వ్రతం కూడా చేసు కుని, ఈదారినే వెడతారని తెలిసింది.'

అంది కాంత చంటిదాని నోట్లో అన్నం ముద్ద కుక్కుతూ. చంటిది ఉక్కిరి బిక్కిరై పొరబోయింది.

'ఎవళ్ళో అనుకుంటున్నట్టున్నారుపాపం పొరబోతోంది. అదివరేగాని, అన్నిరకాలూ చేయిస్తే రెండు వేలుకి తక్కువవ్వదు. జేని కైనా పెట్టి పుట్టాలి! ఐనా, వాళ్ళకదో లెక్కా వ్రతమా?' అని సాగదీసింది అత్త గారు.

ఇద్దరూ ఒకే గర్భాన పుట్టినా, వారులు వేరు. మమతలు వేరు. మనసులు వేరు. మను ష్యులు వేరు. చెల్లెలిమీద, లేనిపోని అసూయలాంటిభావం గుండెని చుట్టబెట్టు కొంటోంది. ఇన్ని కన్నీళ్ళు ప్రవహించ టానికొక్కడా పానుదియ్యడం లేదు.

'...ఏనాడో పెళ్ళినాడు నాల్గావం పేరాడు. కట్నాలు మాత్రం తీరుపోకండా మా నాన్నని పిండి మరీ వసూలు చేశారు. ఇంతవరకూ దిక్కు పిడాణం లేదు. ఏపాటి కొడుకు నాయనాలనిమీద నాయనాలు... ఆ నెక్లీసు చేయిస్తామని, ఈ రాళ్ళ హారమని ఇంతవరకూ బోసిమెడ...ఆ మంగళసూత్రం ఒకటి మాత్రం వేలాడుతూంది.'

'నామీద విరుచుకు పడతావేం? ఈ నైలే పురమాయించి తయారు చేయించు కోండి! మగాడు చేతిలో వున్నాడుగా!' గోవిందమ్మ రుసరుసలాడింది.

'మీరూ కాదనరు. ఆయనా లేదనరు. మధ్యన నేనా అడ్డు?' కాంత గొణిగింది.

సంభాషణలో సారం పీలుస్తున్నట్టు చంటిది...కంచం కోసు కలికినట్టు కలికి... విసిరి, ఇల్లంతా చిమ్మి నీళ్ళదగ్గరికి పరిగెత్తింది.

గోవిందమ్మ చూస్తూ, కన్ను మూసు కొంది.

* * *

కాంత డాబామీదినుంచి చూస్తూ ఉంది రోడ్డు సెంటర్లో బస్సాగడం...

తన చెల్లి, మరిదిగారు చేతిలో సంచి, అన్నవరం సత్యనారాయణస్వామి పటం...ముఖాన్ని కుంకంబొట్టూ...ఆవిడ మెడలో, తలలో మెరుస్తున్న కొత్త నగలూ......కళ్ళని చికట్లు కమ్మిస్తూ వస్తున్నారు.

'ఆవిడ అహంకారం ప్రదర్శించడానికొచ్చారు కాబోలు దిగుతుంట......' ఒక్కసారి ఈర్ష్యాజ్వాలవిద్యుచ్ఛలనంలా శరీరమంతా పాకింది. అడుగుల్లో అడుగులు వేసుకుంటూ కిందికి దిగింది ఆలోచించుకొంటు భావాల్ని కాగితం పొరల్లా చించుకొంటూ...

దంపతులు గుమ్మం ఎక్కుతున్నారు. గోవిందమ్మ ఆహ్వానించింది.


'మీరు వస్తారనే, అనుకొంటున్నాం...' అంది. కాంత చెల్లెల్ని పరామర్శించింది లోపలెంత వేడిగావున్నా పైకి చల్లగా...


చెల్లెలికి మాత్రం ప్రతిక్షణం తన నగల్ని బహుముఖాల ప్రదర్శించాలనే తహతహ ఎక్కువైపోయింది. మెడలో రాళ్ళ నెక్లేసు నాలుగుపేటల గోవర్ధనం గొలుసు......తల మీద సెమిలిపింఛం నాగిడీ...చేతులికి పచ్చ రంగాజులు, పంచరంగుల వాయిల్ చీర... వీటితో అహంకారం పూరితంగా ఏదో ఉన్నతమైన అంతస్థు కెగిరిపోయి, కింది చూసే చూపుతో వచ్చింది.

'చాలా సౌమ్యంగా వుందండి అమ్మ గారూ!' అన్నాడు మరది...రంగంలోకి పాత్రల్ని ప్రవేశపెడుతూ...

'ఆఁ అఁ...అవునటయ్యా! మీరు గనక కైర్యం చేశారు......మాలాంటి వాళ్ళం చూసినా చూస్తూ...అమ్మో......అనిపించే స్తుంది. ఐనా, కొంత ముందూ వెనకా ఆలోచించుకోవాలబ్బాయి!...నేనన్నానని కాదు గాని...'

కాంతకి చిర్రెత్తుకొచ్చింది. [illegible]

త్వరితంగా నివారించ బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సులో త్వరితంగా నివారింపబడును. ఒక పెప్సను చప్పరించి ... వ్యాధికారక క్రిము లను చంపి, నొప్పిని పోగొట్టుచర్యను జరిపే ఆందోళి కముకరమైన ఆవిరులను ఆస్వాదించండి.


ఏ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి
సోల్ ఏజెంట్లు: వాజా & కంపెనీ,
86, నైనప్ప నాయకర్ వీధి, మద్రాసు-1.

ముఖంలోకి ఒక్కసారి చూసి పక్కకు తిరిగింది.

'చెవులో గూళ్ళు కట్టుకుపోతే...ఏం చెయ్యమంటారు? సరదాలు తీరాలంటే, డబ్బుకోసం చూస్తే, ఎలా? ఇప్పుడు మళ్లా వాళ్ళ వంకీ ఒకటి పురమాయించాం...'

'బాగానే వుంది!',

'ఔనత్తయ్యా! మా అక్కనలానే, వుంచారు. ఏం పాపం చేసుకుందని...... పెళ్ళయి మూడేళ్ళవుతున్నా...' అని ఆగింది చెల్లెలు...

కాంతికూడా చెల్లెలు తెగేసి అడుగుతూండటం తన పక్షానికి బలమే ఐనా, వెక్కిరించినట్టు, ఆక్షేపించినట్టు మనస్సుని నొక్కిపట్టింది.

'ఎవరి అంతస్తులు వాళ్ళవి...వాడేదో కంపెనీ వ్యాపారంలో మునిగితేలుతున్నాడు. నిమిషం తీరిక లేదనుకో! నగలు చేయించమంటే మాటలేకే? వెయ్యికళ్ళతో కనిపెట్టుక్కూచోవాలి......వాడు తీరుబడి చూసుకు చేయిస్తాడంతగా యిదయితే......' అని సమర్థించుకో జూసింది గోవిందమ్మ...

'లేవండి! ఎప్పుడు భోజనాలుచేసి బస్సెక్కారో, కాస్త ఎంగిలిపడుదురుగాని...' అని గోవిందమ్మ కొంత మర్యాద ప్రయోగించింది.

'ఇవ్వాళ ఆయనా నేనూ ఉపవాసం...' చిరునవ్వు నవ్వుతూ అంది. ఆయనకూడా నల్లనిముఖంలో తెలనిపళ్ళు మెరిపించాడు.

'ఐనా, ఏ ఉప్పుడుపిండో సొజ్జారొట్టో తినకండా ఒట్టిపుణ్యానే వుంటారా?' అని, కోడలివైపు తలెగరేసింది చంటిది పిన్నమ్మ చంక దిగటం లేదు...

కాంతిమనస్సు మనస్సులో లేదు. కుతకుత లాడుతోంది. ముందొచ్చిన చెవులకంటె వెనకొచ్చిన కొమ్ములు వాడిట! ఎవరదృష్టం వాళ్ళదని సరిపెట్టుకో లేదు తను. తనూ అదృష్టాన్ని అన్వేషించి, సాధించినపుడే ఆత్మసంతృప్తి!

చెలెలు నగలుగురించి ఊరిస్తూ చెపుతోంది. ఆయన గుడ్డిరాళ్ళు వేసి, నెక్లెసు పూర్తిచేయించాలనుకుంటే, తను పోరాడి పోరాడి మంచిరకం రాళ్లు వేయించిందట! ఇవన్నీ సాధించడానికి, కొంత సత్యాగ్రహం కూడా చేయాల్సివచ్చిందట! దానితో వాళ్లు కాసులెత్తి, బంగారం కొనితెచ్చి నగలు పురమాయించేవరకు తను శాంతించలేదట! ఇలాగే ఎన్నో నూరిపోసింది.

కేశవరావు రాత్రి ఏ పదో ఐంది ఇంటికి వచ్చేసరికి! అంతా పడుకున్నారు. చెలెలి నగలు పేరుపేరునా చూపించి, వాటి చరిత్రంతా పూసగుచ్చినట్లు చెప్పింది. ఎంతో ఆశాభరితహృదయంతో ఆహ్వానించింది.

'ఉహూఁ ఇది పెట్టుబళ్ళ సమయం.... ఎంతసేపూ సొమ్ము 'పోటీస'వ్వాలి! ఎంత వడీ నష్టమొస్తుందో నీకేమైనా తెలుసా? ఈ సంవత్సరానికిక లాభంలేదు' అని పక్కకి తిరిగి పడుకున్నాడు.

కాంత కుప్పలా కూలిపోయింది. ఎదురుగా ముఖంలోకి చూసుకుంది. తనకే ఎంతో అసహ్యంగావుంది. ప్రతీ రక్తబిందువులో చెల్లెలి నగలు ప్రతిబింబిస్తున్నయ్! ప్రతీకోణంలో చెలెలి చిరునవ్వు విషబాణంలా దూసుకుపోతోంది! విషవలయం చుట్టూ తిరుగుతూంది. వెలుగుతోన్న విద్యుద్దీపం దెయ్యంలా తలవెంట్రుకలకి నిప్పంటించుకొంటోంది.

పేకమేడలా కూలిపోయింది ఆశ...ఇక లాభంలేదు. డబ్బు ఖర్చుపెట్టి ఒక్క నగైనా చేయించరు.

తెల్లవారులూ నిద్రపట్టలేదు. ఎఱుపెక్కిన కళ్లలో కెంపులు కంపిస్తున్నయ్!

తెలవారగట్ల ఫస్టు బస్సుకి, దంపతులిద్దరూ లేచారు. గోవిందమ్మే వాళ్లి ప్రయాణానికి సన్నాహాలు చేసింది.

'అక్కా వెళ్ళొస్తా!' అంటూ చెప్పడానికొచ్చింది వెళ్ళేటప్పుడు.

'ఊఁ' అని మూలిగింది కాంత.

చెలెలు దిగాలుపడి, మళ్లీ నోరెత్తకండా వెళ్లిపోయింది.

అంతే!

'మీ చెల్లెలు బాగా నూరిపోసినట్టుంది. అన్నం మీద అలకైతే ఎవరికి?' అంది అత్త.

'నా గొడవ మీ కెత్తకండి!' అని ముడుచుకు పడుకుంది. చంటిది గోలెత్తిపోయింది.

కేశవరావు పట్టించుకో లేదు సాయంకాలంవరకూ. అతన్ని కుదిమట్టంగా కదలించివేసింది కాంత సత్యాగ్రహ ధోరణి.

'ఐతే నీ పట్టు విడవ్వన్న మాట!' అన్నాడు తాపీగా. తలెత్తి చూసింది కాంత.

'నేనూ భోజనం చెయ్యను. నీ యిష్టం వచ్చినట్టు చేసుకో!' అన్నాడు.

ఇల్లంతా నిశ్శబ్దం ఆవరించింది.

'ఆ చెలెలమ్మగారొచ్చి చేసిన నిర్వాహకమిది. ఎవళ్ళకి తగ్గట్టు వాళ్లుంటారు. లేనిపోని పోకడలకి పోయి, ఎందుకొచ్చిన ఇబ్బందులు?'

అంటోంది గోవిందమ్మ.

సమాంతరేఖల మీద ప్రయాణం చేసే సమస్యలు తెమలనట్టు, ఎక్కడా కలవనటు.. ఆ రాత్రెవరూ భోజనం చెయ్యలేదు. చంటిది ఏడ్చి గోలచేసి నిద్రపోయింది.

కేశవరావు మైకం కమ్మినట్టు నిద్రపోయాడు. కాని, కాంతకి కునుకూ లేదు. కడుపులో 'ఆకలి' అని, తానొప్పుకోకపోయినా, తపన దహించివేస్తోంది.

తన కోసం...ఆయన కూడా భోజనం చెయ్యకుండా మానేయడమేం కర్మ!

ఇదో రుస్తు. తన కోర్కెల పడగని పడగొట్టడానికి వేసిన తాయెత్తు! తనలో మాత్రం అంతటి పట్టుదలెందుకు? చేయిస్తే చేయించారు లేకపోతే మానె...తనకీ, తన కుటుంబాన్ని గుర్తించవలసిన బాధ్యత వుంది. ఆయన కష్టనిష్ఠురాల్ని ఆలోచించాల్సిన అంశ తనకీవుంది. తను మూర్ఖిస్తే... అది తనకే అపకరించేలా వుంది!?

ముందాయన మనస్సు కరిగించ గలగాలి! సత్యాగ్రహం చేసినంత మాత్రం చేత ఆయనా లొంగిపోడు. మీదు మిక్కిలి పది మందిలో తన్ని ఆడిపోసుకుంటారు.

చంటిది అమాయకంగా నిద్రపోతోంది.

పన్నెండు గంటలు టంగు టంగున మోగుతున్నాయి.

'ఏమండి, లేవండి! భోజనం చేదురు గాని...' అంది బుజగింపుగా,

కళ్లు తెరిచాడు కేశవరావు.

'నీకు నగలు చేయించనందుకు, నన్ను శిక్షించుకోనియ్! పరిస్థితులలాంటివి... సంక్రాంతికి నీ ముచ్చట తీరుస్తాను— అప్పటికి...చేయించలేకపోతే...నేను పతిఅసమర్థుణన్న మాట...నీ యిష్టంవొచ్చిన శిక్ష విధించు భరిస్తా' అన్నాడు.

నిద్ర తూగుతున్న కళ్ళని...మిలమిల చూస్తూ, 'అబ్బ ఊరుకోండి! తప్పంతా నాదే! మిమ్మల్నవనవసరంగా శోధపెట్టాను. మా చెల్లెలిమీద అసూయ ఇలా మారిపోయిందన్నమాట...'

అని, కేశవరావుని లేవదీసింది.

'ఐతే సత్యాగ్రహం విరమించుకున్నట్లేనా?' అన్నాడు. కాంతముఖంలో ప్రశాంత వాతావరణంలో అనిత నగలన్నీ నగలై మెరుస్తున్నాయి. ★




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.